మహిళలకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎపిజెఎసి అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు చేసుకున్నారు. బుధవారం రెవెన్యూ భవన్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలలో అన్ని డిపార్ట్మెంట్‌ల మహిళా ఉద్యోగులు ఉత్సహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో అమరావతి మహిళా విభాగం చైర్‌పర్సన్ మేరీ విజయకుమారి, జనరల్ సెక్రెటరి విజయ, కోశాధికారి కమల, పర్యవేక్షణ చేశారు. లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, కబడ్డీ పోటీలు లో మహిళలు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరీ విజయకుమారి మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో పనిఒత్తిడిని మరచిపోయి చిన్ననాటి బాల్యాన్ని తలుచుకుని సంతోషంగా, ఉత్సహంగా ఉండేదానికే ఈ ఆటలు పోటీలు నిర్వహించామని తెలిపారు. పోటీలలో పాల్గొన్న ఉద్యోగినులకు అభినందనలు తెలిపారు.

జిఎంసి పోస్టుల భర్తీలో ఇష్టారాజ్యం

- రివైజ్డ్ ఫైనల్ లిస్టు పెట్టకుండా ఎంపికలు
- కేన్సర్ ల్యాబ్ పోస్టు భర్తీలో మెరిట్ గల్లంతు
- బ్లడ్‌బ్యాంక్ పోస్టుల భర్తీలో అంతులేని నిర్లక్ష్యం
- న్యూక్లియర్ మెడిసిన్ ఫిజిసిస్ట్ అర్హతలో గందరగోళం
- తప్పులతడకలుగా ఎంపిక ప్రక్రియ
- నేడు 130 పోస్టులకు అపాయింట్‌మెంట్స్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల పరిధిలోని కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీలో ఇష్టారాజ్యం నడుస్తోంది. జిల్లా వైద్యకళాశాల పరిధిలోని మానసిక, క్యాన్సర్, సూపర్‌స్పెషాలిటీ, పులివెందుల వైద్య కళాశాల పరిధిలోని ఐఎంఎస్ పరిధిలో 14 కేటగిరీలు, కేన్సర్ కేర్ పరిధిలో 10, జిఎంసి పరిధిలో 06, జిజిహెచ్ పరిధిలోని 21 కేటగిరీలకు చెందిన 196 పోస్టులకు పోస్టులకు భర్తీ ప్రక్రియ ఊపందుకుంది. రెండు నెలల కింద నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఉద్యోగార్థులు ఎనిమిది వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. సుదీర్ఘ స్క్రీనింగ్ అనంతరం ఆయా కేట గిరీల పరిధిలోని పోస్టుల భర్తీకి అర్హతల పరిశీలన, రిజర్వేషన్లు, సీని యారిటీ తదితర ప్రక్రియల్ని పరిశీలించాలి. ఫైనల్ లిస్టు ప్రకటన అనంతరం సెలెక్షన్ లిస్టును విడుదల చేయాలి. స్క్రీనింగ్ దశలో గ్రీవెన్స్ ఎదురైతే రివైజ్డ్ ఫైనల్ లిస్టు పెట్టిన అనంతరం సెలెక్షన్ లిస్టు విడుదల చేయాలి. కానీ ఇక్కడ రివైజ్డ్ ఫైనల్ లిస్టు పెట్టకుండానే సెక్షన్స్ లిస్టును విడుదల చేయడంతో గందరగోళం నెలకొంది. న్యూక్లియర్ మెడిసిన్ ఫిజిసిస్ట్ అర్హతల్ని మెడిసిన్ ఫిజిసిస్ట్ కేటగిరీల్లోకి చూపించారు. దేశంలోని కేరళ, ఉస్మానియా వంటి ఐదారు యూనివర్శిటీల్లో న్యూక్లియర్ ఫిజిసిస్ట్ కోర్సును చదివిన తమను నిర్లక్ష్యం చేయడమేమిటని ఉద్యోగార్థులు వాపోతున్నారు. కర్నూలు, గుంటూరు వైద్య కళాశాలల ఉన్నతాధికారులు ఆధునిక కోర్సు కావడంతో పొరపాటు పడిన కారణంగా రీనోటిఫికేషన్ ద్వారా భర్తీ చేశారని, ఇక్కడ ఇగోకు పోయి జీవితాలతో ఆడుకోవడం తగదని వాపోతున్నారు. బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎస్‌సి కేటగిరీ వ్యక్తిని ఒసి కేటగిరీలో చూపించి భర్తీ చేయడం, ఎస్‌సి కేటగిరీలో వేకెంట్ చూపించారు. కేన్సర్ ల్యాబ్స్ కేటగిరీలో సంబేపల్లికి చెందిన ఓ వ్యక్తి 71 మార్కుల మెరిట్‌తో ఉండగా, 70 మార్కులు కలిగిన వ్యక్తికి మెరిట్‌గా చూపించడంపై చర్చనీయాంశమైంది. కడప జిజిహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న నలుగురు జూనియర్లకు అవకాశం కల్పించి తనకు అన్యాయం చేయడంపై క్లారిటీ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించినా ఇవ్వక పోవడమేమిటని ప్రశ్న వినిపిస్తోంది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కేటగిరీలో 12 మంది పీజీ (డిప్లమా) ఉద్యోగార్థులను విస్మరించి డిగ్రీ చేసిన ఉద్యోగార్థులకు అవకాశం కల్పించడమేమిటనే ప్రశ్న వినిపిస్తోంది. దీనిపై పలువురు నిరుద్యోగార్థులు కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అన్నిటికంటే ముందు రివైజ్డ్ ఫైనల్ మెరిట్ లిస్టును పెట్టకుండా, సెలెక్షన్ లిస్టును ప్రకటించడమేమిటని ప్రశ్న వినిపిస్తోంది. పలువురు ఉద్యోగార్థులు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ సురేఖను చుట్టుముట్టి అభ్యర్థలను వినిపించారు. దీనికి ప్రిన్సిపల్ స్పందించి మెరిట్ లిస్టు పెట్టామని సమర్థించుకునే ప్రయత్నం చేయడం కని పించింది. తాము స్పష్టమైన అవగాహనతోనే ముందుకెళ్లామని, మీ అభ్యర్థనలేమైనా ఉంటే ఇవ్వాలని సూచించారు. మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు స్పందించి ముందు రివైజ్డ్ ఫైనల్ మెరిట్ లిస్టు పెట్టాలని పట్టుబట్టారు. చాలా మంది నష్టపోతారని, భవిష్యత్‌లో దుష్ఫలితాలు వస్తాయని విజ్ఞప్తి చేశారు. దీనికి ప్రిన్సిపల్ సానుకూలంగా స్పందించారు. ఇదిలాఉండగా ఇప్ప టికే కలెక్టర్ అప్రూవల్ చేసిన నేపథ్యంలో ఐఎంఎస్, కేన్సర్ కేర్, జిఎంసి, జిజిహెచ్, పులివెందుల మెడికల్ కళాశాలకు చెందిన 196 పోస్టుల్లో 130 పోస్టులను భర్తీ చేయనున్నారు. మిగిలిన 66 పోస్టులకు సంబంధించిన సర్టిఫికెట్లలో తప్పిదాలు, ఇతర కారణాల కారణంగా వాయిదా పడినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో గురువారం కమిటీ సభ్యులు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలించిన అనంతరం నియామక ఉత్తర్వులు ఇచ్చే పనిలో నిమగ్నం కానున్నట్లు తెలుస్తోంది.

ఎంసిసి నిబంధనలు పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కడప

ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు రానున్న సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్‌రామరాజు ఎన్నికల నిర్వహణ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సభా భవనంలో సాధారణ ఎన్నికలు-2024లకు సంబంధించి ఇఆర్‌ఒలు, డిఎస్‌పిలు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిస్టిక్ సర్వైలెన్స్ టీమ్స్, వీడియో సర్వైలెన్స్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ టీమ్స్ మొదలైన ఎన్నికల ప్రవర్తన నియమావళి సిబ్బంది, అసెంబ్లీ నియోజకవర్గాల మాస్టర్ ట్రైనర్స్‌కు ఎంసిసి నోడల్ అధికారులు నందన్, సురేష్ కుమార్ ఆధ్వర్యంలో రెండవ దశ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి కాలెక్టర్ హాజరై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మరో కొన్ని రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాకున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమై నదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. అందులో ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ పారదర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్‌కు సంబంధించిన ఫోటోలను ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ ద ృష్టితో పరిశీలిస్తూ.. చిత్తశుద్ధితో, భాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా డిఎస్‌పిలు, పోలీస్ సిబ్బంది, ఎన్నికల విధులకు హాజరయ్యే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదు

- ఎపిఎస్‌పిడిసిఎల్ టెక్నికల్ డైరెక్టర్ సుబ్బరాజు

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సుబ్బరాజు

ప్రజాశక్తి - కడప

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకూడదని ఎపిఎస్‌పిడిసిఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్.సుబ్బరాజు అన్నారు. బుధవారం కడప నగరం పర్యటనలో భాగంగా మొదటగా ఎన్‌జిఒ కాలనీలోని 33/11 కె.వి సబ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అక్కడి కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌జిఒ కాలనీ కార్యాలయ సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ భద్రత నియమాలు విధిగా పాటిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యుత్ భవన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కడప డివిజన్ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ చౌర్యంపై దృష్టి సారించాలని సూచించారు. విధిగా దాడులు నిర్వహించి విద్యుత్ చౌర్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాణాల ప్రకారం వినియోగదారులకు విద్యుత్ సేవలు నిర్దేశిత సమయంలో పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులు తిరిగి వినియోగదారులకు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు రైతులకు పగటిపూట ఉచిత విద్యుత్ సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా ఎస్ఇ ఎస్.రమణ మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం శివాలయ క్షేత్రాలలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో సీనియర్ అకౌంట్ ఆఫీసర్ మధు, ఇఇ నరసింహ ప్రసాద్, హరిసేవ్య నాయక్, డిఇఇలు, ఎఇలు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడండి : టిడిపి

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రానికి విజనరీ కావాలి, ప్రిజనరీ వద్దని టిఎన్‌ఎస్‌ఎఫ్ ముద్రించిన పోస్టర్లను బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి విజనరీ లీడర్ కావాలి ప్రిజనరీ లీడర్ వద్దు ఇదే నేటి యువత విద్యార్థి నినాదమన్నారు. రాష్ట్రంలో అర్హత లేని ప్రజాప్రతినిధులు, స్వార్థపరులు అధికారంలో ఉండడం వల్లే విద్యార్థులు, యువతకు విదేశీ విద్య లేదన్నారు. యువతలో నిరుత్సాహం పెరిగి మద్యం, గంజాయి వినియోగం ఎక్కువ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి హమీద్, నగర అధ్యక్షుడు అనిల్, నాయకులు ఏటూరి లోకేష్, సమీర్, శీను, రంజిత్, సుదర్శన్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

బిసిల అభివృద్ధే ధ్యేయంగా డిక్లరేషన్

ప్రజాశక్తి-కడప అర్బన్

మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

బిసిల అభివృద్ధి ధ్యేయంగా బిసి డిక్లరేషన్ ప్రకటించిన చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ పేర్కొన్నారు. బుధవారం పాత బస్టాండ్‌లోని కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ బిసిల్లో 154 కులాలు ఉన్నాయని వీరిని అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేలుగా చేసి మిగిలిన కులాలను ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా, చట్ట సభలకు వచ్చే విదంగా చంద్రబాబు చేస్తామన్నారు. ప్రభుత్వంలో బిసిల మీద దాడులు చేసి దాదాపు 350 మందిని అతి క్రూరంగా చంపారని తెలిపారు. సమావేశంలో టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గుటూర్ నజీర్, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెండ్ల దస్తగిరి, నాయకులు బంద్రేవ్ గురు షరీఫ్ పాల్గొన్నారు.

భూగర్భ జలాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కడప : కేంద్ర ప్రభుత్వం, జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్రీయ భూగర్భజల బోర్డు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జలస్తర రేఖా చిత్రాలు, నిర్వహణ ప్రణాళిక అనే అంశంపై ఆర్ట్స్ కళాశాలలోని విద్యార్థులతో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సీనియర్ శాస్త్రవేత్తలు రేస్మా ఎస్.పిళ్లై పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో భూగర్భజలాల యొక్క మానిటరింగ్ విధానాలు, ఎక్యూయిఐఎఫ్ఇఆర్ హ్యాపీని రీజనరేట్ చేసే విధానాల గురించి వివరించారు. సీనియర్ శాస్త్రవేత్త మధుసూదన్ నీటి యొక్క ఓవర్ ఎక్స్ప్లొటేషన్ వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఓబులేసు, రీజినల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్, అధ్యాపకులు డాక్టర్ వై.సావిత్రి, రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి, వెంకటలక్ష్మి, కల్పన, ఆదినారాయణ పాల్గొన్నారు.

మహిళలను గౌరవించే సంస్కారం పెరగాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : సమాజంలో మహిళలకు సత్కారాలు అవసరం లేదనీ, వారికి సరైన గౌరవం ఇచ్చే సంస్కారం అందరిలో పెరగాల్సి ఉందనీ జిల్లా మహిళా అధికారులు అభిప్రాయపడ్డారు. ప్రపంచ మహిళా దినోత్సవం ముందస్తు వేడుకల్లో భాగంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య కార్యదర్శి లయన్ కొండూరు జనార్ధనరాజు ఆధ్వర్యంలో స్టెప్ కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డ్కెరెక్టర్ కె.సరస్వతి మాట్లాడుతూ సమాజంలో మహిళ గురుతరమైన బాధ్యత వహిస్తోందన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా మహిళలకు సరైన స్థానం లభిస్తున్నా వేధింపులు తప్పడం లేదని తెలిపారు స్టెప్ సిఇఒ సి.సాయి గ్రేస్ మాట్లాడుతూ మహిళ ఆర్థిక సామాజిక రంగాల్లో ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా పురుషుల్లో వారిపట్ల గౌరవప్రదమ్మైన దృష్టి పెరగాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి డాక్టర్ బ్రహ్మయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి.ఆరోగ్య, ఉపాధ్యాయులు బి.సావిత్రి మాట్లాడారు. అనంతరం లయన్స్ సభ్యులు కల్లూరు బాలయల్లారెడ్డి, బోగాల కొండారెడ్డి, రాఘవేంద్రవర్మ, జయసింహ, గంగాధర్, కోటేశ్వరరావు, స్టెప్ కార్యాలయ సహాయకులు మరియమ్మను ఘనంగా సత్కరించారు.

నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం

ప్రజాశక్తి-కడప అర్బన్ : నగరాభివృద్ధిలో భాగంగా ఖాన్ బహదూర్ హకీం మంజు మియా పార్క్ అభివృద్ధి చేసినట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ షేక్ మొహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో స్థానిక గుంత బజారులోని మంజు మియా పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళాతమని తెలిపారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ముస్లిం మత పెద్దలు వలీఉల్లా ఉసేని, మహమ్మద్ అలీ బాగ్దాది, ఇతర కార్పొరేటర్లు అజ్మతుల్లా ఖాన్, రామకృష్ణారెడ్డి, ఐస్ క్రీమ్ రవి, నాయకులు ఉమేర్, నారపరెడ్డి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రిజ్వాన్, ఇలియాస్, దాసరి శివ, గయాస్, లక్ష్మీనారాయణ, ఆదిత్య, మనోజ్ పాల్గొన్నారు.

గ్రూప్-2 మొయిన్స్‌కు 1:100 ఎంపిక చేయండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కడప అర్బన్ : ఫిబ్రవరి 25న జరిగిన గ్రుప్-2 ప్రిలిమినరీ పరీక్ష ప్రశ్నపత్రం కఠినంగా ఉన్న దృష్ట్యా ప్రిలిమినరీ పరీక్ష నుంచి మొయిన్స్‌కు 1:50కి బదులుగా 1:100 ఎంపిక చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా కాలం తర్వాత వచ్చిన గ్రుప్-2 ప్రిలిమినరీ పరీక్షకు తగినంత సమయాన్ని ఇవ్వలేదని పేర్కొన్నారు. సమావేశంలో నగర ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

కడపలో 17 కేఫ్ ప్రారంభం

ప్రజాశక్తి-కడప : నూతనంగా నగర ప్రజల అందుబాటులోకి 17 కేఫ్ ద్వారా నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి తీసుకురావడం చాలా శుభ పరిణామని బ్యాంక్ ఆఫ్ బరోడా లోన్ ఆఫీసర్ జె.గురు ప్రశాంత్ అన్నారు. బుధవారం ఐటిఐ సర్కిల్‌లో 17 కేఫ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలందరూ కుటుంబ సమేతంగా 17 కేఫ్‌ను సందర్శించి నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను ఆస్వాదించాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ జెఎఒ సి.సుబ్బ రామరాజు, సాయంకాలం దినపత్రిక చీఫ్ ఎడిటర్ సి.వెంకటరెడ్డి, తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు కళ్యా సుధాకర్, కేఫ్ నిర్వహకులు నాగార్జున, భరత్ కుమార్, నారాయణరెడ్డి, పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, టిడిపి నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సిపిఎం నాయకులు రామ్మోహన్, చంద్రారెడ్డి, సుబ్బయ్య, ఓబులేసు, తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర శాఖ గౌరవాధ్యక్షులు రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, పి.గురువయ్య పాల్గొన్నారు.

బోధనాంశాలపై ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-కడప : ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ కమిషనరేట్ వారిచే కడప, అన్నమయ్య, నంద్యాల జిల్లాలలోని ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకులకు బాటనీ సబ్జెక్టులోని బోధనా అంశాలపై ఆర్ట్స్ కళాశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ సమావేశానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, దేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు విషయ నిపుణులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి విషయ సంచాలకులుగా మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాటనీ లెక్చరర్ డాక్టర్ పి.వి.కృష్ణారెడ్డి, కోటిరెడ్డి మహిళా కళాశాల బాటనీ లెక్చరర్ ప్రియదర్శిని వ్యవహరించారు. జెకెసి మెంటార్లు సారధి, మంజుల, విశ్వనాథ నాయక్ టెక్నికల్ సహాయకులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని ఎన్ఆర్‌సి కో-ఆర్డినేటర్ డాక్టర్ సుందరేశ్వరరావు నిర్వహించారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కడప అర్బన్ : పెండింగ్‌లో ఉన్న జగనన్న విద్యా, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాహుల్, ఉపాధ్యక్షులు మనోజ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బాలాజీ నగర్‌లోని యూత్ హాస్టల్ దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరి, విద్యాసాగర్, ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వ్య.కా.స నాయకులు, పేదలు

ప్రభుత్వ భూములను పేదలకు పంచండి

- ధర్నాలో వ్య.కా.స జిల్లా కార్యదర్శి అన్వేష్

ప్రజాశక్తి-పోరుమామిళ్ల

మండలంలోని అక్కల్‌రెడ్డిపల్లె కృపానగర్‌లో భూమిలేని పేదలందరికీ ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్ డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అక్కల్‌రెడ్డిపల్లె రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1853 1854లో ప్రభుత్వ భూములు దాదాపు 500 ఎకరాలు ఉన్నాయన్నారు. భూమిలేని పేదలందరికీ మూడు ఎకరాలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కలెక్టర్, బద్వేలు ఆర్‌డిఒ, తహశీల్దార్‌కు భూమిలేని పేదలందరూ అర్జీలు పెట్టించామన్నారు. ప్రభుత్వం, రెవెన్యూ ఉన్నతాధికారులు భూ పంపిణీ చేపట్టకపోవడం భూమిలేని నిరుపేదలందరికీ నిర్లక్ష్యం చేయటం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా దౌర్జన్యంగా అనర్హుల వందల ఎకరాలు సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల నుంచి పేదలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ చేయకుండా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని పేర్కొన్నారు. అనంతరం విఆర్ఒ జహీర్‌బాషాకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్, సగిలి గురవయ్య, ఎన్.వీరయ్య, కెవిపిఎస్ నాయకులు ప్రవీణ్, సుదర్శన్, అక్కల్‌రెడ్డిపల్లె గ్రామ నాయకులు ఆరోగ్యం, రామయ్య, అల్లూరయ్య, కిషోర్, లక్ష్మమ్మ, జయమ్మ, కుమారి పాల్గొన్నారు

రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ సిఎం, ఎమ్మెల్సీ

పేదలకు సాయం చేయడం సంతృప్తినిస్తుంది

ప్రజాశక్తి-కడప అర్బన్

పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజాద్‌బాష, ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక నగరంలోని అక్కయపల్లెలోని మస్జిద్ ఏ మెహరున్నిసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రానున్న రంజాన్ మాసం పురస్కరించుకుని 250 మందికి 19 రకాల నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలీముల్లా రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిత్యావసరాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ముస్లిం అనేక సేవా కార్యక్రమాలు, అన్నదానం, ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రామకృష్ణారెడ్డి, కార్పొరేటర్ అజ్మతుల్లా ఖాన్, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, చోటు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

ప్రజాశక్తి-చెన్నూరు

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చెన్నూరు మండలంలోని ప్రధాన శివాలయాలు ముస్తాబు అవుతున్నాయి. మండల కేంద్రమైన చెన్నూరు పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ దాక్షాయిని సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 8వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి గోపూజ రుద్రాభిషేకం, అభిషేకాలు వేద పండితులచే నిర్వహించనున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరున్నర గంటల వరకు వేద పండితులచే హోమం, పుష్పయాగం నిర్వహించనున్నారు. రాత్రి శివపార్వతులకు నంది సేవ ఉత్సవం నిర్వహించనున్నారు. తెల్లవారుజాము వరకు భగవన్నామ సంకీర్తనను నిర్వహిస్తున్నారు. చెన్నూరు శ్రీభక్త రామదాసు స్వామి బృందంచే సంకీర్తనలు ఏర్పాటు చేశారు. చెన్నూరు బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీనాగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించనున్నారు. బలిసింగాయపల్లి కైలాసగిరి కోనల వెలసిన సిద్ధ లింగేశ్వర స్వామి, దవళతాపురం అటవీ ప్రాంతంలో వెలసిన దేవరకోన క్షేత్రం, శివాల్‌పల్లి కాశీశ్వరాలయం, ఉప్పరపల్లి, రామనపల్లి గ్రామాల్లో వెలసిన శివాలయాల్లో శివరాత్రి పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయాలను సందర్శించే భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తున్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అవసరం

ప్రజాశక్తి-కమలాపురం

కీర్తిశేషులు జూటూరు వెంకటసుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు నాగభూషణం రిటైర్డ్ లెక్చలర్, కోడలు దేవమణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపల్లిలో విద్యార్థుల భోజన వసతి కోసం భోజన శాలను నిర్మించారు. ఈ భోజనశాలను ఈరోజు ప్రారంభించారు. పసిపిల్లలలో పరమాత్ముని హృదయాలను దర్శిస్తూ వారి భోజన వసతి కోసం ఎంతో దాతృత్వంతో నిర్మించిన భోజనశాలను ఈరోజు ప్రారంభించడం ఆనం దంగా ఉందని ప్రధానోపాధ్యాయులు అంకిరెడ్డిపల్లె ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాతలు జూటూరు నాగభూషణం తాను సుదీర్ఘకాలం కిందట చదివిన ఈ పాఠశాలను మరలా సందర్శించడం, ఈ పాఠశాలలోని విద్యార్థులకు భోజనశాలను నిర్మింప చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తనను ఆదర్శంగా తీసుకొని మరిన్ని సౌకర్యాలు కల్పనకు ఊర్లో వాళ్ళు ముందుకు రావాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వపు విద్యార్థులు, గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కలెక్టర్

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతు బాగుంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సేవలు అందిస్తోందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి మిచౌంగ్ తుఫాను పంట నష్ట పరిహారం (ఇన్పుట్ సబ్సిడీ) ఆర్థిక సాయం మొత్తాన్ని విసి ద్వారా బటన్ నొక్కి రైతుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ఉద్యాన సలహా మండలి చైర్మన్ పి.శివప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఓబుల కొండారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి రాజీవ్ మైఖేల్ హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం ప్రభుత్వం విడుదల చేసిన మిచాంగ్ తుఫాను పంట నష్టానికి సంబంధించి జిల్లాకు మంజూరైన ఇన్పుట్ సబ్సిడీ మొత్తాన్ని మెగా చెక్కు రూపంలో లబ్దిదారులయిన రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారంతో పాటు.. పలు రకాలుగా రాయితీలు కూడా అందిస్తోందన్నారు. యుద్ధప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వ చర్యలు అభినందనీయమన్నారు. ప్రస్తుతం 2023 డిసెంబర్ మాసంలో జిల్లాలో మిచౌంగ్ తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన 4,275 హెక్టార్ల వ్యవసాయ పంటలకు సంబంధించి 7,521 మంది రైతులకు గాను మంజూరైన ఇన్‌పుట్ సబ్సిడీ మొత్తం రూ.7,01,92,571లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 169 హెక్టార్ల ఉద్యాన పంటలకు సంబంధించి 254 మంది రైతులకు మంజూరయిన ఇన్పుట్ సబ్సిడీ మొత్తం రూ.40,17,450లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

జగన్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలే

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ప్రభుత్వ పాలనలో రైతులకు కష్టాలేనని, సిఎం జగన్ వారిని పట్టించుకొనకపోవడం దారుణమని టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ తెలిపారు. బుధవారం వేంపల్లెలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు ఎన్నో సబ్సిడీలు, ఇన్సూరెన్సులు ఇచ్చారన్నారు. కంపోస్టు ఎరువుల తయారీని టిడిపి ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. ఎన్నికలు సమీపిస్తుడడంతో రైతులకు తాయిలం వేస్తారన్నారు. జగన్ సొంత జిల్లాలోని ఒక్క మండలానికి కూడా ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయకపోవడం చాలా దారుణమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పాలనలోనే రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. రైతులు ఆలోచించి వైసిపి ప్రభుత్వానికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, జయచంద్రారెడ్డి, గోటూరు నాగభూషణం, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, చంద్రమౌళి, నాయుడు, ఫయాజ్ బాషా పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కడప పార్లమెంట్ టిడిపి బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లోమడ మురళి యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మురళి తాడేపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు రాంప్రసాద్ చౌదరి పాల్గొన్నారు.

రాజధాని తరలింపు నిర్ణయం వైసిపికి మరణశాసనమే

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర రాజధానిని అమరావతి నుండి విశాఖకు తరలించాలని సీఎం జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం వైసిపికి మరణశాసనమేనని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి మార్చాడం అనేది ఒక చారిత్రిక తప్పిదమని మండ పడ్డారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం వారు కూడా ఈ నిర్ణయాన్ని హర్షించడం లేదని తెలిపారు. రాజధానిని విశాఖకు తరలిస్తే ప్రశాంతమైన ఉత్తరాంధ్ర అశాంతి, మాఫియా మయం అవుతుందని విమర్శించారు. అమరావతిని తరలించే బదులు ఉత్తరాంధ్ర సృజల స్రవంతిని పూర్తి చేయాలని తులసిరెడ్డి కోరారు. అయిదేళ్లలో ఒక రాజధానిని నిర్మించలేని అసమర్థత ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోం దన్నారు. విద్యాసంవత్సరం ముగిసిన వారు సర్టిఫికెట్స్ కోసం విద్యాసంస్థకి వెళితే ఫీజు కడితేనే ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పదించి బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అభినయ్, నాయకులు సుబ్బు, ప్రసాద్, బన్నీ, అరవింద్, సచిన్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బిసిల గురించి మాట్లాడే అర్హత బాబుకు లేదు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

బిసిల గురించి మాట్లాడే అర్హత టిడిపి నాయకులు చంద్రబాబుకు లేదని బిసి సంఘ నాయకులు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి గర్జనలో చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మవద్దన్నారు. బిసిలకు మేలు చేసేది వైఎస్ జగన్మోహన్‌రెడ్డేనని తెలిపారు. చంద్రబాబు ఓట్ల కోసం డ్రామా ఆడుతున్నారని తెలిపారు. అబద్ధాలు, మోసం చేసే వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. బిసిలమంతా వైఎస్ జగన్ వైపు ఉండి వైసిపిని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బిసి నాయకులు దాసరి చంద్రమౌళి, చంద్రమౌళి, హేమలత, ఓబులేసు, కొండయ్య, కనక పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సిఎం చేయడమే అందరి బాధ్యత

ప్రజాశక్తి - మైలవరం

మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేపరాల గ్రామంలో బుధవారం నిర్వహించిన గడపగడపకూ వైయస్సార్ కార్యక్రమంలో ఆయన ప్రతి ఇంటికెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ.. జగనన్న చేసిన అభివృద్ధి పనులను వివరించారు. అర్హత ఉండి ఏదైనా కారణంతో సంక్షేమ పథకాలు రాకపోతే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం వడ్డెర్ల గ్రామంలో శ్రీరాముల ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట రామాంజనేయ యాదవ్, విజయకుమార్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నాయకులు, గ్రామ ప్రజలున్నారు.

లబ్ధిదారులకు ఇంటి స్థలాలు పంపిణీ

దువ్వూరు : స్థానిక వివి స్వామి కళ్యాణ మండపంలో బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఇంటి స్థలాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీ సిఫార్సులు కావాలని కొంతమేర సొమ్ము లంచం రూపంలో చెల్లించాల్సి వచ్చేదన్నారు. సిఎం జగన్ ప్రభుత్వ పాలనలో అలాంటివేమీ లేదన్నారు. నేరుగా ప్రభుత్వ పథకాలు ఇంటి వద్దకే చేరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాలరెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 515 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించామన్నారు. 2014లో చంద్రబాబు ఇంటి స్థలం మూడు సెంట్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉమారాణి, ఎంపిడిఒ సుగుణశ్రీ, ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు పైడిపాలెం ప్రాజెక్టుకు ఎంపి రాక

సింహాద్రిపురం : పైడిపాలెం ప్రాజెక్టు వద్దకు గురువారం కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి వస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీనాథరెడ్డి తెలిపారు. ప్రాజెక్టు వద్ద మూడు కోట్ల రూపాయలతో నిర్మించిన గెస్ట్‌హౌస్, నట్ మిషన్ కార్యాలయం, వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ డిమాండ్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎన్నికల ముందు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, దాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో కాంట్రాక్ట్ కార్మికులు అన్ని ప్రభుత్వ శాఖలో దాదాపు 25 వేల మంది దాకా ఉన్నారన్నారు. రాష్ట్రంలో 3.50 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులుంటే కేవలం 10,500 మాత్రమే పర్మినెంట్ చేస్తాం అని ప్రకటించారు. సిఎం రాష్ట్రంలో ఉన్న అందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి కొందరిని చేయడం సరైందికాదన్నారు. అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు దాసరి విజయ్, జి ఏసుదాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాగన్న, శేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బి.మనోహర్

తాగునీరు వృథా..!

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో తాగునీరు వృథాగా పోతోంది. అధికారులు, వాటర్ స్కీం సిబ్బంది నిర్లక్ష్యంతో తాగు నీరు కాలువ పాలవుతోంది. ఈ విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు చూసి వాటర్ స్కీం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ ద్వారా వచ్చే తాగునీరు తమకు అందడంలేదని కాలనీ ప్రజలు అంటున్నారు. వేసవికాలం మొదలు కాక ముందే తాగునీరు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా తాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

జగనన్న కాలనీలో వృథాగా పోతున్న తాగునీరు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ సూచించారు. పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన పోలీసు అధికారులు, సిబ్బందికి రెండో దశ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి ఘటనలకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. రానున్న ఎన్నికలకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై ఆయన దిశా నిర్దేశం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన ఉత్పన్నమైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల డిఎస్‌పి వినోద్‌కుమార్, సిఐలు, ఎస్ఐలు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, స్పెషల్ బ్రాంచ్, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

పూర్తి స్థాయిలో గ్రామీణ రోడ్లు అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఖాదర్‌పల్లె గ్రామంలో బుధవారం రూ.40 లక్షలతో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో రోడ్లను పట్టించుకోలేదన్నారు. అల్లాడుపల్లె, చిన్నగురువలూరు, నక్కలదిన్నె, మోరాయిపల్లి-ఆనంద ఆశ్రమం రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామన్నారు. ఖాదర్‌పల్లెలో అధ్వానంగా ఉన్న ఆర్అండ్‌బి రోడ్డుకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని, రాబోయే ఎన్నికల్లో జగన్‌ను ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మమయ్య, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి, సర్పంచ్ జైనుల్లా, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, గృహ సారధుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ భర్త శాంతరాజు, పివి రమణారెడ్డి, బాల నరసింహారెడ్డి, జయ రామిరెడ్డి, వెంకటరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ఆర్అండ్‌బి అధికారులు నరసింహారెడ్డి, దాదాబాషా, వైసిపి నాయకులు షఫీ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే

మైదుకూరు : మండలంలోని శివపురం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైసిపి సమన్వయకర్త నాగిరెడ్డి, జడ్పిటిసి ఎవి లక్ష్మీప్రసన్న, నాయకులు ఎవి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, ఎంపిపి యు.రఘురామిరెడ్డి, సిండికేట్ బ్యాంక్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సర్పంచులు అన్నలూరు శ్రీనివాస్‌రెడ్డి, వనిపెంట గౌస్‌లాజాం, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

వైసిపి పాలనలో రాష్ట్రం అప్పుల పాలు

గురివిరెడ్డిని టిడిపిలోకి చేర్చుకుంటున్న పుట్టా, వరదరాజులరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం పీకలోతుల్లో అప్పుల పాలైందని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో మాజీ ఎంపిపి డి.గురివిరెడ్డి వైసిపి నుంచి టిడిపిలో చేరారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి ఎన్టీఆర్, వైయస్సార్, చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టులకు ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ప్రాజెక్టుల ద్వారా సాగునీటికి కాకుండా తాగునీటికి కూడా నీరు విడుదల చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సొంత చిన్నాన్న హత్య చేసిన వారిని అరెస్టు చేయలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గత రెండు దఫాలుగా ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందానని, ఈ ఎన్నికల్లో ప్రజల నుంచి తనకు మద్దతు లభిస్తోందన్నారు. ఎమ్మెల్యేగా గెలవగానే రాజోలి ఆనకట్ట నిర్మాణం చేసి తీరుతామన్నారు. గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న గురివిరెడ్డి లాంటి వారు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. లక్ష్మీపేట వీరభద్రపురం గ్రామాల్లో పలువురు టిడిపిలో చేరారు. లక్ష్మీపేట, వీరభద్రాపురం, కేతవరం గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పందిటి మల్హోత్రా, టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు పల్లవోలు సుధాకర్ రెడ్డి, దువ్వూరు మండల పార్టీ అధ్యక్షులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిపి వైవి సుబ్బారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, రవి శంకర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, రామచంద్ర నాయుడు, మాజీ జడ్పీటీసీ మేకల బాబు, శేఖర్‌రెడ్డి, నాయబ్, నారపురెడ్డి, మిల్లు శ్రీను, సుబ్బారెడ్డి, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి పౌరులు

ప్రజాశక్తి - చక్రాయపేట

నేటి విద్యార్థులే రేపటి పౌరులని మహదేవపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్, చక్రాయపేట ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, చిలేకంపల్లె ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం ఆయా పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్లి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ముందుగా ఆయా పాఠశాలల్లో సరస్వతి పూజ నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఉషాకిరణ్ పాఠశాల పూర్వ విద్యార్థికి మాస్టర్స్ డిగ్రీ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఏనుగ బ్రహ్మ మహేశ్వర్‌రెడ్డి ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స విభాగంలో మాస్టర్స్ డిగ్రీ సాధించినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ(ఎయిమ్స్) భోపాల్ నుండి మహేశ్వర్‌రెడ్డి పట్టా పొందినట్లు తెలిపారు. ఈనెల 2న ఎయిమ్స్ భోపాల్‌లో జరిగిన కాన్వకేషన్ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అజిత్‌సింగ్ చేతుల మీదుగా పట్టా అందు కున్నట్లు చెప్పారు. వేంపల్లెలోని మల్లారెడ్డి, పార్వతి కుమారుడైన బ్రహ్మ మహేశ్వర్‌రెడ్డి పదవ తరగతి వరకు ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో చదవగా.. ఎంబిబిఎస్ రిమ్స్‌లో పూర్తి చేశారు. పూర్వ విద్యార్థి సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

మైదుకూరు : ఈనెల 8వ తేదీ శుక్రవారం తెల్లవారుజాము నుంచి మహాశివ రాత్రిని పురస్కరించుకొని మైదుకూరు ఎపిఎస్ ఆర్‌టిసి డిపో నుండి శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లంకమల్ల మల్లేశ్వర స్వామి క్షేత్రానికి 12 బస్సులు, బ్రహ్మంగారిమఠానికి 12 బస్సులు, కాశినాయన జ్యోతికి 9 బస్సులు, అల్లాడుపల్లెకు 3 బస్సులు నడపనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణలో మహాశివరాత్రి సందర్భంగా ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఆ శాఖ ఎడిఎ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన సిబ్బందితో కలిసి ఆలయ చుట్టుపక్కల విద్యుత్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఆలయ నిర్వాహకుల సూచన మేరకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టామన్నారు. 24 గంటలపాటు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ఆ మేరకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేపట్టామన్నారు. ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ లైన్లను మార్పు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తమ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎఇ శివప్రసాద్, ట్రాన్స్ కో సిబ్బంది పాల్గొన్నారు.

వేలం ప్రకటన

వై.యస్.ఆర్ జిల్లా, ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు టౌన్‌లో వున్న శ్రీకృష్ణ గీతాశ్రమములకు సంబంధించి **4/638, 4/639, 4/640, 4/643, 4/645, 4/657-1, 4/657-2, 4/657-4, 4/657-5, 4/665, 4/671-up, 4/674-up, 4/675, 4/676-up, 4/690, 4/699** అనే డోర్‌నెంబర్లు గల ఇండ్లు/రూములు/ బిల్డింగ్‌లను బాడుగకు ఇవ్వడానికి గాను 19-3-2024 మంగళవారం మధ్యాహ్నం 2-00 గం॥ నుండి శ్రీకృష్ణ గీతాశ్రమం నందు బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

సి.శంకర్ బాలాజీ
కార్యనిర్వహణాధికారి
శ్రీకృష్ణ గీతాశ్రమం

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRISAL COMMISSION : KADAPA.

C.C.No. 37/2019

N.Chinna Naraimha Reddy, S/o N.Rami Reddy, R/at D.No.1/36, Karmalavaripalli, Mylavaram Mandal, Y.S.R.District, A.P.

...Complainant

Vs

1) The Jammalamadugu Town Co-Operative Credit Society Limited, Rep by Its Manager, Branch Office, Jammalamadugu Branch, Pedda Bazaar, Jammalamadugu Town, Y.S.R.District and 5 Others.

...Opposite Parties

పై కేసులో 1వ ప్రతివాదికి పత్రికా ముఖంగా సమను

పై 1వ ప్రతివాదికి మరియు పై ఇతరుల ప్రతివాదుల మీద, పై వాది పత్తి పంట నష్టం కొరకు ఇన్సూరెన్సు రికవరి నిమిత్తమై పై కేసు పై కమీషన్ యందు వేసియున్నారు. పై 1వ ప్రతివాది యొక్క హాజరుకు గాను 28.3.2024వ తేదీన వాయిదా వున్నది. కావున సదరు 28.3.2024వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ పై కమీషన్ నందు హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు/అభ్యంతరాలు ఉన్న యెడల పై కమీషన్ వారికి తెలుపుకోనంతట, పై కేసును మీ పరోక్షంగా తీర్మానించెదరు.

//రాజశ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల మేరకు//

జి.త్రివిక్రమ్‌సింగ్
అడ్వకేట్, కడప.
సెల్: **9866790979.**

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRISAL COMMISSION : KADAPA.

C.C.No. 38/2019

Kasa Mohan Reddy, S/o K.Pulla Reddy, R/at D.No.1/40-A, Karmalavaripalli, Mylavaram Mandal, Y.S.R.District, A.P.

...Complainant

Vs

1) The Jammalamadugu Town Co-Operative Credit Society Limited, Rep by Its Manager, Branch Office, Jammalamadugu Branch, Pedda Bazaar, Jammalamadugu Town, Y.S.R.District and 5 Others.

...Opposite Parties

పై కేసులో 1వ ప్రతివాదికి పత్రికా ముఖంగా సమను

పై 1వ ప్రతివాదికి మరియు పై ఇతరుల ప్రతివాదుల మీద, పై వాది పత్తి పంట నష్టం కొరకు ఇన్సూరెన్సు రికవరి నిమిత్తమై పై కేసు పై కమీషన్ యందు వేసియున్నారు. పై 1వ ప్రతివాది యొక్క హాజరుకు గాను 28.3.2024వ తేదీన వాయిదా వున్నది. కావున సదరు 28.3.2024వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ పై కమీషన్ నందు హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు/అభ్యంతరాలు ఉన్న యెడల పై కమీషన్ వారికి తెలుపుకోనంతట, పై కేసును మీ పరోక్షంగా తీర్మానించెదరు.

//రాజశ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల మేరకు//

జి.త్రివిక్రమ్‌సింగ్
అడ్వకేట్, కడప.
సెల్: **9866790979.**

మైదుకూరు డిఎస్‌పిగా టి.వెంకటేశులు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు డిఎస్‌పిగా టి.వెంకటేశులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన 1995 బ్యాచ్‌కి చెందిన అధికారి. గతంలో సిఐడి డిఎస్‌పిగా, బాపట్ల సబ్ డివిజన్, ఎన్‌టిఆర్ జిల్లా ట్రాఫిక్ విభాగంలో పనిచేసి మైదుకూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది డిఎస్‌పి వెంకటేశులుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సతీష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి నేత, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి స్వగృహంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ వేడుకల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న వైఎస్ఆర్ సమాధి వద్దకు సతీష్‌రెడ్డి వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్ఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నేతలు, సతీష్‌రెడ్డి అనుచరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

- మండలంలోని తాళ్ళపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. సతీష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఫర్టిలైజర్ షాపు యాజమాని బుసిరెడ్డి సాంబశివారెడ్డి పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నేతలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలి : ఎంపిపి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని బద్రిపల్లె గ్రామంలో పారిశుధ్య పనులు వెంటనే చేపట్టాలని ఎంపిపి టి.లక్షుమయ్య గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన బద్రిపల్లె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో అధ్వానంగా ఉందని వివరించారు. మురికి కాలువలో వ్యర్థ పదార్థాలు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని వివరించారు. స్పందించిన ఎంపిపి వెంటనే మురికి కాలువలో వ్యర్థ పదార్థాలను తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, ప్రకాష్, ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని ఎంపిపి టి.లక్షుమయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బద్రిపల్లె, సోమాపురం, చాపాడు గ్రామాల్లో సిద్ధం పేరుతో ముద్రించిన కరపత్రాలు, స్టిక్కర్లను సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా లబ్ధి చేకూరిందన్నారు. పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వాటిని వివరించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, జమాల్, సర్పంచ్ శ్రీనువాసులరెడ్డి, రామసుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

గిరి ప్రదర్శన చేసిన వారికి ఘన సన్మానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక సైదాగారి వీధి మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో బుధవారం తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటి సారిగా ప్రొద్దుటూరు మహిళలు 111 మంది అరుణాచలంలో 14 కిలో మీటర్ల కోలాటం చేస్తూ గిరి ప్రదక్షిణ చేసిన మల్లిక బండి, మాస్టర్ సాయి భరత్‌ను కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, గౌరవ అధ్యక్షులు మహబూబ్, ఉపాధ్యక్షులు బిటెక్ బాషా, నరసింహ, ప్రధాన కార్యదర్శి హరి యాదవ్, సహాయ కార్యదర్శి మహేష్, మస్తాన్ వలి, యువత జహీర్, యూసుఫ్, ఫరన్, గురప్ప, అయాన్ పాల్గొన్నరు.

పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ సల్మాన్ రాజ్ సూచించారు. మండలంలోని గురజాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బిదనంచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షేక్ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజశేఖర్, వైసిపి నాయకులు కరుణాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీఆర్వో ఓబయ్య, ఎఎన్ఎం రమాదేవి పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ తరహా వైద్యం అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుమిత్ర, పుల్లూరు సర్పంచ్ యేసురత్నం, ఉప సర్పంచ్ పూల హాఫీదుల్లా, పుల్లూరు పంచాయతీ కన్వీనర్ ముజీబ్, ఎంపిటిసి సుజానమ్మ, వార్డు మెంబర్ చంద్ర, వైసిపి నాయకులు ఇరగంరెడ్డి లక్ష్మిరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగులో అనసూయ సందడి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలో ఒక నూతన దుస్తుల షాపు షాపింగ్ మాల్ ప్రారంభానికి యాంకర్, సినీ నటి అనసూయ బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమ్మలమడుగుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు చేయి ఊపుతూ సందడి చేశారు. ఆమె రాకతో ఆ షాపు యాజమాన్యం స్టేట్ బ్యాంకు వద్ద నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఒకవైపు రోడ్డును పూర్తిగా మూసివేసి వాహనదారులకు ఇబ్బంది కలిగించారు. వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొందరు వాహనదారులు అసహనాన్ని ప్రదర్శించారు.

ప్రజలను పలుకరిస్తున్న అనసూయ

మహారాజశ్రీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి : కడప వారి కోర్టులో

T.O.P.No. 43/2023

శ్రీమతి పేర్ల సరోజమ్మ. **...పిటీషనర్**

Vs

1. పేర్ల శివారెడ్డి, Ex.MLA గారు గతించినందున, ఆయన వారసులైన నలుగురు రెస్పాండెంట్లు మరియు ఇతరులు.

...రెస్పాండెంట్లు

పై T.O.P.లో రెస్పాండెంట్లు నెం.2 & 3లకు పత్రికాముఖముగా నోటీసులు

R2. శ్రీమతి పేర్ల రాధారాణి, W/o కీ॥శే॥ పి.నాగకుమార్ స్వామిరెడ్డి,

R3. కుమారి పేర్ల సాయిసుష్మ,D/oకీ॥శే॥ నాగకుమార్ స్వామి రెడ్డి, Rep by her Natural Gardian Mother Smt. పి.రాధారాణి, i.e., R2,

R2&R3ల నివాసం డోర్‌నెం.1/1181-3, యర్రముక్కపల్లె, కడప నగరం-4, అను మీరు రెస్పాండెంట్లు 2 మరియు 3రుగా మరియు ఇతరుల మీద రాజశ్రీ పై కోర్టు నందు O.S.No.5/2012, 2వ అదనపు జిల్లా జడ్జి, ప్రొద్దుటూరు కోర్టులోని దావాను సదరు కోర్టు నుండి వెనుకకు తీసి, తదనుగుణమైన సమాన కోర్టునకు పై దావాను మార్పుచేయవలసినదిగా, పై T.O.P.No.43/2023 ను సలిపియున్నారు. సదరు T.O.P. మీ యొక్క హాజరుకు గాను 18-3-2024వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 18-3-2024వ తేదీ ఉ.గం॥10.30 ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ పై కోర్టు నందు హాజరై మీకు, ఏమైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్న యెడల కోర్టు వారికి తెలుపుకోనంతట, పై T.O.P.ని మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ
వకీలు, కడప.